స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పారబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమ్యుటియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇంజో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హా సెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా!

చోద్యం చూస్తున్న అధికారులు

కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న దృశ్యం

చుంచుపల్లి, నవంబర్ 26 : ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా ఉన్నతాధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వివరాల్లోకెళ్తే.. చుంచుపల్లి మండలం రామ్‌నగర్ ప్రాంతంలో ఇటీవల డ్రైనేజీ నిర్మాణం జరిగింది. దీంతో పక్కనే కొంత ఖాళీస్థలం ఏర్పడింది. ఇదే అదనుగా భావించిన కబ్జాదారులు దానిపై కన్నేసి ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. స్థానిక ప్రజలు పంచాయతీ సెక్రెటరీ, ఆర్ఐ, తహసీల్దార్‌కు సైతం ఫిర్యాదు చేసినా వారు ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. అధికారులకు ముట్టాల్సినవి ముట్టినందునే పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాంనగర్ సెక్రెటరీని వివరణ కోరగా తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చామని అది ప్రభుత్వ భూమా లేదా అనేది వారు తేల్చాల్సి ఉందని సమాధానం ఇచ్చారు.

నాస్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న నాగ రాజశేఖర్

అశ్వారావుపేట, నవంబర్ 26 : విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాల అంచనా కోసం డిసెంబర్ 4న నిర్వహించే నాస్ సర్వే(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అమృతలూరి నాగ రాజశేఖర్ సూచించారు. మంగళవారం స్థానిక బీఈడీ కళాశాలలో నాస్ పరీక్ష నిర్వహణ, ఓఎంఆర్ పూర్తి వంటి అంశాలపై ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా మూల్యంకరణ నిర్వహించాలని, వాటి ఫలితాలను సీల్డ్‌కవర్‌లో ఎంఈవోలకు అందజేయాలని సూచించారు. ఎంఈవో ప్రసాదరావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, ఐఈఆర్‌పీ రామారావు, ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లు పాల్గొన్నారు.

గిరిజనులకు సాగునీరు అందించడమే లక్ష్యం

మాజీమంత్రి జలగం ప్రసాదరావు

రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 : గిరిజన రైతుల భూములకు సాగునీరు అందించటమే జేవీఆర్ ట్రస్టు లక్ష్యమని మాజీ మంత్రి, జేవీఆర్ ట్రస్టు నిర్వాహకులు జలగం ప్రసాదరావు అన్నారు. మంగళవారం బిల్లుడుగూడెం, మల్లాయిగూడెం, పండువారిగూడెం, అనంతారం, కావడిగుండ్ల, నందిపాడు గ్రామాల్లో జేవీఆర్ ట్రస్టు ద్వారా అందించిన పంపుసెట్ల పనితీరు, కొత్తగా విద్యుత్‌లైన్, మోటార్లు కావలసిన రైతుల భూములను పరిశీలించారు. ఆయన వెంట శివరామరాజు, మానుకొండ వెంకటేశ్వరరావు, రాము, దుర్గారావు, మల్లయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టేకులపల్లి, నవంబర్ 26 : మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్‌ల నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందనతో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. శంభునిగూడెం, చంద్రుతండా, కొత్తతండా(జి)లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టారు. సులానగర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన పశువుల కొట్టంను ప్రారంభించారు. టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లెందు మండలంలోని సుదిమల్ల పంచాయతీ కొత్తూరు, మాణిక్యారం, మర్రిగూడెం గ్రామాల్లో సైతం సీసీ రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం శంకుస్థాపన చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బేతంపూడి సొసైటీ ఆధ్వర్యంలో బొమ్మనపల్లిలో

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోరం, లక్కినేని సురేందర్‌రావు

ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మద్దతు ధర కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దమ్మపేట ఏఎంసీ చైర్మన్‌గా వాసం రాణి

- **పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే జారే**
- **కాంగ్రెస్‌లో చిచ్చురేపనున్న నియామకం!**

వాసం రాణి

దమ్మపేట రూరల్, నవంబర్ 26 : దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన వాసం రాణి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించిన ఆదేశాలను సోమవారం జారీ చేసింది. వాసం శ్రీనివాసరావు కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే జారే వాసం రాణిని చైర్మన్‌గా నియమించాలని సిఫార్సు చేశారు. చైర్మన్ పదవిని తమ వర్గానికి ఇవ్వాలని మంత్రి తుమ్మల వర్గం పట్టుబట్టింది. అయితే ఎమ్మెల్యే జారే తొలి నుంచి స్పష్టమైన వైఖరితో ఉండి తాను మాట ఇచ్చినందున తన నిర్ణయంలో మార్పులేదని తేల్చిచెప్పారు. ఎమ్మెల్యే సిఫార్సు లేఖ ప్రభుత్వానికి పంపి నెలలు గడువుగా.. మంగళవారం రాణిని ఖరారు చేశారు. దమ్మపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ పొంగులేటి - జారే, తుమ్మల, పాత కాంగ్రెస్(భట్టి) వర్గాలుగా ఉంది. ఎమ్మెల్యే జారే పాత కాంగ్రెస్ పేరుతో తన అనుచరులకే పదవులు ఇస్తూ పట్టు బిగిస్తున్నారు. దీనిలో భాగంగానే దిశ కమిటీ సభ్యురాలిగా సొంగా ఏసుమణికి స్థానం కల్పించారు. పదవులు దక్కని నాయకుల అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రేగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

డిసెంబర్ 18 నుంచి డీఎడ్ పరీక్షలు

ప్రశ్నపత్రాలను భద్రపరుస్తున్న దృశ్యం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 26 : జిల్లాలో డిసెంబర్ 18వ తేదీ నుంచి డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతాయని డీఈవో వెంకటేశ్వరచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు 2023-25 బ్యాచ్ విద్యార్థులు, వన్స్ ఫెయిల్డ్ విద్యార్థులు హాజరుకావొచ్చని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోర్టు సమీపంలోని చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరుగుతాయని, మరింత సమాచారం కోసం 9989027943 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బాక్సింగ్‌లో జిల్లాకు రజత పతకాలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 23, 24వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో అండర్-14 విభాగంలో 30-32 వెయిట్ కేటగిరిలో కొత్తగూడెంకు చెందిన ఆర్.గణేష్ రజత పతకం సాధించగా, 48-50 కేజీల విభాగంలో అరుణ్ కృష్ణ రజిత పతకం సాధించారు. మంగళవారం ఐడీవోసీలో డీఈవో వెంకటేశ్వరచారి, జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిర్లామందిర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR పంజాగుట్ట - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్టెస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గచ్చిబౌలి ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR పెవిలియన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - వీరేశ్‌లింగంగార్ 11.00,2.30,6.00,9.30
సప్తపది - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌షూట్ 11.00,2.00,6.00,9.15
లక్ష్మీ - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాళ్ళూరి - ఇనిమల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌షూట్ 11.00,6.00
AMB ఎఎంబి సినిమాస్-గచ్చిబౌలి 9.45,4.05,7.10,10.25
అమీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,6.30PM
INOX అశోక - వైజాగ్ 9.50,1.15,7.30,10.55
AMB ఎఎంబి సినిమాస్ ఎ/సి - మాలాపి 10.00,1.10,4.30,7.45,9.45,11.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,10.15PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.45,7.15 PM
ASIAN ఎంకాప్-ఎక్సాగ్ 10.25,1.30,4.40,7.45,10.30
ASIAN సినీ పెర్ల్స్ - ఉప్పల్ 10.30,1.40,4.30,7.40,10.50
ASIAN ఎం.జె.ఆర్- నారపల్లి 10.20,1.30,4.35,7.40,10.35
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20PM
రాఘిక - కాప్రా 1.35,4.40,7.45,11.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.20,1.20,4.35,7.40,10.45
మురళీ సినిమాస్-బిర్లామందిర్ 4.10,10.50 PM
మురళీ సినిమాస్ - బోయిన్‌పల్లి 1.20,7.30,10.50PM
మురళీ సినిమాస్ - చందానగర్ 4.10,7.30PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 4.50,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.00,4.40,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.40,4.40PM
వివోలి-సికింద్రాబాద్ 10.20,4.20PM
సినీమూన్ - తుర్కయాంజల్ 10.20,1.30,4.45,7.35,10.35
చందానగర్ 10.25,1.20,4.35,7.45,10.55
జెమిని ఎ/సి - వరంగల్
తిరుమల ఎ/సి - ఖమ్మం
ఏషియన్ ప్యారైడ్జ్ - కరీంనగర్
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
వెంకటేశ్వర - దేవరకొండ
పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి
లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - వీరేశ్‌లింగంగార్ 11.00,2.30,6.00,9.30
సప్తపది - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌షూట్ 11.00,2.00,6.00,9.15
వెంకటరమణ ఎ/సి - అబిడ్స్ 11.00AM
శ్రీరాములు - మూసాపేట్ 2.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,6.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.15,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
నర్తకి - అల్వాల్ 11.302.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.302.30,6.30,9.30
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.25,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,4.45,7.25
PVR సంపంగిరామ్ - పంజాగుట్ట 1.35,10.50 PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,4.05,11.00
PVR నెక్టెస్ మాల్ - కూకట్‌పల్లి 1.10,7.40,11.10 PM
PVR గచ్చిబౌలి - పంజాగుట్ట 11.00,7.30,10.55
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.40,1.00,4.35PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.05,4.35,11.00PM
PVR పెవిలియన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00, 4.00 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,7.00 PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 4.10,10.50 PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 9.30,1.00,11.05
CINEPOLIS ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
CINEPOLIS జి.ఎస్.ఎం - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
CINEPOLIS ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX పశ్చిమ్‌నెక్స్ట్ మాల్ - కవాడిగూడ 1.00,7.15
CINEPOLIS ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.40,11.20 PM
CINEPOLIS CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.10,10.45PM
CINEPOLIS డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.55,4.25,7.35,11.00
CINEPOLIS శుభ - శాలిబండ 11.00,10.55 PM
CINEPOLIS మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40 PM
INOX జి.ఎస్.ఎం - మల్కాజ్‌గిరి 11.15,2.50,6.25,10.00
INO